


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

## సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- గర్భస్థ శిశువును పోషిస్తున్నది ఏ శక్తి?

  -- అదే సకలాన్ని పోషిస్తున్నది, అన్న **నిశ్చింతలో** జీవించడమే "జీవన్ముక్తి".

- ఎవరికి అవసరమైన వేదాంతాన్ని వారి వారి **జీవితమే** నేర్పిస్తుంది.,

  ప్రతి వారి జీవితము ఓ **సిద్ధాంతమే**, వేదాంతమే.

- ద్వైత ప్రపంచం, అద్వైత భావం --

  ఈ రెండింటిని **అంగీకరిస్తే** గాని తూకం సరిపోదు.

- తనను **వదలకుండా** అన్నీ వదిలిన..... వదిలినట్లు కాదు.

  'తనను వదిలితే' ఏమీ వదలకపోయినా.... అన్నీ **వదిలినట్లే**.

- జన్మలంటే చచ్చి **పుట్టడాలు** కాదు.,

  జన్మలంటే ఆత్మ వికాస క్రమంలో మానసిక **దశలు**.

- ఆయా **సందర్భాన్ని** అనుసరించి "ఆత్మయే" --

  'ఈశ్వరుడు-జీవుడు-జగత్తు' లుగా **రూపాంతరం** చెందుతుంది.

- వ్యవహారంలో నేను-నీవు-అతడు అనే **భేదాలు** ఉన్నప్పటికీ,

  అంతా 'ఒక్కటే' అనే అనుభవంలో ఉండటమే **ఆధ్యాత్మిక లక్ష్యం**.